క్లుప్తంగా

'ఆడుదాం ఆంధ్రా'పై సమీక్ష



మాట్లాడుతున్న ఎంపీడీవో రామారావు

ఇచ్ఛాపురం రూరల్: ఈనెల 26 తేదీ నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీడీవో కె.రామారావు అన్నారు. ఎంఈవో కురమాన అప్పారావు ఆధ్వర్యంలో స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో అన్ని పాఠశాలల వ్యాయామోపాధ్యాయులతో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. గ్రామ సచివాలయ స్థాయిలో నిర్వహించే క్రీడా పోటీలను సమర్థవంతంగా, ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని అన్నారు.

యువమోర్చ జనరల్ కార్యదర్శిగా తారక్‌రామ్



తారక్‌రామ్ యాదవ్

ఇచ్ఛాపురం రూరల్: బాలకృష్ణాపురం గ్రామానికి చెందిన బోరుబద్ర తారక్ రామ్ యాదవ్‌ను బీజేపీ యువమోర్చ జిల్లా జనరల్ కార్యదర్శిగా ఎంపిక చేసినట్లు అధిష్ఠానం పేర్కొంది. ఈ సందర్భంగా శుక్రవారం పార్టీ యువమోర్చ జిల్లా అధ్యక్షుడు మిట్ట వంశీకృష్ణ, జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావులు నియామక పత్రాన్ని అందజేశారు.

వైఎస్సార్ ఆసరా సమాచారం అప్‌డేట్ చేయాలి

మందస: వైఎస్సార్ ఆసరా పథకం సమాచారాన్ని అప్‌డేట్ చేయాలని సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు అన్నారు. వైఎస్సార్ క్రాంతిపథం కార్యాలయంలో శుక్రవారం వీఏఓ, సీసీలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వయంశక్తి సంఘాల సేవింగ్ బ్యాంక్ ఖాతాల్లో తప్పులుంటే వెంటనే సరి చేయాలన్నారు. నాలుగో విడత ఆసరా లబ్ధిదారులకు ఈ నెలాఖరులోగా బయోమెట్రిక్ చేయించాలన్నారు. అర్హులైన వారందరికీ పథకం వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో లీగల్ కోఆర్డినేటర్ జమ్మా శ్రీనివాసరావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సవర కాంతమ్మ ఉన్నారు.

వినియోగదారులు చైతన్యంతో మెలగాలి

వజ్రపుకొత్తూరు రూరల్: వినియోగదారులకు చైతన్యం అవసరమని తహసీల్దార్ బి.అప్పలస్వామి అన్నారు. ఆదిశగా వినియోగదారుల క్లబ్‌లు గ్రామీణ స్థాయిలో కృషి చేయాలన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వినియోగదారుల వారోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు అప్రమతంగా ఉండాలన్నారు. గ్రామీణ వినియోగదారుల సమాఖ్య అధ్యక్షుడు డి.ఉమామహేశ్వరరావు, ఉప తహసీల్దార్ వాయిలపల్లి గిరిరాజు, ఎంఆర్‌ఐ డి.పవిత్ర ఉన్నారు.

బాలసదనం సందర్శన



రికార్డులు పరిశీలిస్తున్న మల్లా చక్రవర్తి

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలసదనాన్ని పలాస జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మల్లా చక్రవర్తి శుక్రవారం సందర్శించారు. పలు రికార్డులను, వసతిగృహం, భోజన మెనూ, కిచెన్‌ను పరిశీలించారు. కరోనా ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. బాలసదనం సూపర్‌వైజర్ యు.లత, ఇన్‌చార్జి ఆర్.సునందాదేవి, సీసీ నారాయణ, కోర్టు సిబ్బంది సంజీవరావు ఉన్నారు.

ప్రతిష్టాత్మకంగా ఆటల పోటీలు

కవిటి: రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన బాధ్యత మనందరిపైనే ఉందని కవిటి పంచాయతీ ఈవో జి.వీరభద్రస్వామి అన్నారు. పంచాయతీ కార్యాలయంలో మూడు సచివాలయాలకు చెందిన గ్రామవలంటీర్లతో ఆయన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ పోటీల కోసం మూడు సచివాలయాల నుంచి 745 మందితో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, షటిల్‌బ్యాడ్మింటన్ తదితర ఆరు రకాల పోటీల్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. పోటీల విజయవంతానికి కృషి చేయాలని గ్రామ వలంటీర్లకు సూచించారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధి 19వవార్డు సూదికొండ గ్రామానికి చెందిన నిరుపేద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లను అందజేశారు. ఉజ్వల యోజన పథకంలో భాగం రూ.6,300 రూపాయల విలువైన స్టౌ, నిండు గ్యాస్ సిలిండర్, రెగ్యులేటర్, గ్యాస్ పైపు, బాండ్, బుక్కులను 50 మంది మహిళలకు కాశీబుగ్గ భారత్‌గ్యాస్ కార్యాలయంలో శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రాయి బాలక్రిష్ణ యాదవ్, భారత్ గ్యాస్ బ్రాంచ్ మేనేజర్ సత్యానందం, బాబూరావు, పండా ఉన్నారు.

శ్రీనివాస రామానుజన్‌కు ఘనంగా నివాళి



ఇచ్ఛాపురం రూరల్: కొత్త శాసనాం హైస్కూల్లో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ బోర పుష్ప

ఇష్టాన్ని పెంచుకుంటే లెక్కలు చేయడం చాలా సులువని వక్తలు అన్నారు. గణితశాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ మ్యాథ్స్ డేని పురస్కరించుకుని రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రామానుజన్ జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజేశారు. మ్యాథ్స్ గొప్పతనాన్ని, మానవాళి దైనందిన జీవితంలో ఉన్న ప్రాధాన్యతను వివరించారు. వివిధ పోటీలు నిర్వహించి..విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



మందస: వీరగున్నమ్మపురం కేజీబీవీలో 1729 ఆకృతిలో విద్యార్థులు



టెక్కలి: ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు తదితరులు



టెక్కలి: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ గోవిందమ్మ



సంతబొమ్మాళి: దండుగోపాలపురంలో రామానుజన్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



కంచిలి: పెద్దశ్రీరాంపురంలో విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న ఎంపీపీ దేవదాస్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి



నందిగాం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో రామానుజన్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం



సోంపేట: బారువ శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కమిటీ సభ్యులు



ఇచ్ఛాపురం: మున్సిపల్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో 1729 అక్షర క్రమంలో విద్యార్థులు



కోటబొమ్మాళి: లెక్కల ఉపాధ్యాయుడు ఫణేంద్ర కుమార్‌ను సన్మానిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు తదితరులు



పలాస: బ్రాహ్మణతర్లా పాఠశాలలో గణిత ఉపాధ్యాయులకు సన్మానం



కాశీబుగ్గ: రెంటికోట హైస్కూల్‌లో మ్యాథ్స్‌డే కార్యక్రమంలో చిన్నారులు



కవిటి ప్రభుత్వపాఠశాలలో రామానుజన్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ లక్ష్మణరావు, ఉపాధ్యాయులు

సాంకేతిక విప్లవానికి శ్రీకారం

- ఉత్సాహంగా విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



నందిగాం ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న పేరాడ తిలక్



ఇచ్ఛాపురం: ట్యాబ్‌లు అందజేస్తున్న చెర్‌పర్సన్ రాజలక్ష్మి



ఇచ్ఛాపురం రూరల్: ట్యాబ్‌లు అందజేస్తున్న వైస్ ఎంపీపీ గురుమూర్తి



సంతబొమ్మాళి: విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న బృందాదేవి



కోటబొమ్మాళి: ట్యాబ్‌లు అందజస్తున్న సర్పంచ్ సంజీవరావు

నందిగాం: విద్యావ్యవస్థలో సాంకేతిక విప్లవానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. నందిగాం, దిమ్మడిజోల ఉన్నత పాఠశాలల్లోని ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తితో కలిసి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే ఆస్తి చదువే అని నమ్మి ముఖ్యమంత్రిన సీఎం జగన్ విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. విద్యలో సాంకేతిక మార్పు రావాలని ఉన్నత పాఠశాల స్థాయిలోనే ట్యాబ్‌లు అందజేయడం, బైజూస్ యాప్‌ను వినియోగించడం, టఫైల్ కోర్సులు అందజేయడం చేస్తున్నారన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యర్నాగుల హరిబాబు, ఎంఈవో నర్సింహులు, వైస్ ఎంపీపీ రేగల లక్ష్మీకాంతం, విద్యాకమిటీ చైర్మన్ సనపల చిన్నారావు, నాయకులు చిన్ని జోగారావు, అంబోడి విష్ణు,మడపాల సంజీవరావు, బాలక్రిష్ణ, సలాన సంజీవరావు, సర్లాన బైరాగి, కొల్లి శ్రీరాములు ఉన్నారు.

- ఇచ్ఛాపురం: స్థానిక కేజీబీవీలోని 40 మంది విద్యార్థినులకు మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి బైజ్యూస్ ట్యాబ్‌లను అందజేశారు. పాఠశాల ఎస్‌వో శిరీష, వైఎస్సార్‌సీపీ నాయకులు పిలక విజయ్‌భాస్కర్, ఎస్ఎంసీ ఎల్.సత్యం పాల్గొన్నారు.
- సంతబొమ్మాళి: నౌపడ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ పిలక బృందాదేవి ట్యాబ్‌లను అందజేశారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పీఏసీఎస్ డైరెక్టర్ పిలక రవికుమార్‌రెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పి.కోటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు ఎం.భానుప్రకాష్ ఉన్నారు.
- ఇచ్ఛాపురం రూరల్: బూర్జపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులకు వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి ట్యాబ్‌లను పంపిణీ చేశారు. విద్యార్థుకు గుణాత్మకమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ట్యాబ్‌ల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రధానోపాధ్యాయులు రేఖారెడ్డి, గ్రామ నాయకుడు ఆనంద్, దున్న చంద్రయ్య, వీరాస్వామి, ఉపాధ్యాయులు కొప్పల ధనలక్ష్మి, ప్రసాద్, శ్రీనివాస్ ఉన్నారు.
- కోటబొమ్మాళి: స్థానిక ఉన్నత పాఠశాలలో 55 మందికి సర్పంచ్ కాల్ల సంజీవరావు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఎంఈవో 1, 2 ఎస్.అప్పలరాజు, ఎల్.వి.ప్రతాప్, హెచ్‌ఎం లక్ష్మి, స్కూల్ చైర్మన్ పి.గోవిందరావు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ



ఇచ్ఛాపురం రూరల్: ఆరోగశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న సంతోష్ మండలా



కాశీబుగ్గ: ఆరోగ్యశ్రీ కార్డులు చూపిస్తున్న లబ్ధిదారులు

ఇచ్ఛాపురం రూరల్: కొళిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 520 మంది లబ్ధి దారులకు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులను సర్పంచ్ సంతోష్ మండలా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగనన్న ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిధిని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచిందన్నారు. పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తోందన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రేవతి భేరి, వైఎస్సార్‌సీపీ నాయకుడు తిప్పన కృష్ణారెడ్డి, వైద్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాశీబుగ్గ: మున్సిపాలిటీ 19వవార్డు పరిధి సూదికొండ సచివాలయం పరిధిలోని లబ్ధిదారులకు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. వార్డు కౌన్సిలర్ శిష్టు బృందావతి, పట్టణ అధికార ప్రతినిధి శిష్టు గోపిల సమక్షంలో నూతనంగా వచ్చిన కార్డులను సచివాలయం సిబ్బంది, వలంటీర్ల సమక్షంలో అందజేశారు. కార్యక్రమంలో బగాది సింహాచలం, మార్పు కృష్ణ, దుమ్ము రాజు, తోట రవణమ్మ, శ్రావణి, ఆశవర్కర్లు పార్వతి, జోగి రాణి, వలంటీర్లు ఆది, రాధిక ఉన్నారు.

'ఉత్తమ పౌరులుగా ఎదగండి'



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి మల్లా చక్రవర్తి

కాశీబుగ్గ: విద్యార్థి దశలోనే ఉత్తమ పౌరులుగా ఎదగాలని పలాస జూనియర్ సివిల్ జడ్జి మల్లా చక్రవర్తి అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ విద్యావాహిణి కళాశాలలో శుక్రవారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థి దశలో ర్యాగింగు, పోక్సో చట్టం, దిశ యాప్, బాల్య వివాహాల నియంత్రణ చట్టం, వరకట్నం వేధింపులు, సమాజంలో మనకు ఉన్న హక్కులు ఇతర చట్టాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పైల తిరుమలరావు, ఎస్ఎస్ఐఎస్ పీఓ పైల మన్మథరావు, కోర్టు సూపరింటెండెంట్ పాణిగ్రాహీ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైగా నేతాజీ ఎంపిక



కవిటి: ప్రతిభకు పేదరికం అడ్డుకాదని ఆ యువకుడు నిరూపించాడు. ఉన్నత లక్ష్యాన్ని సాధించేందుకు అవసరమైన అంకితభావం, క్రమశిక్షణ, పట్టుదలే విజయానికి సోపానాలుగా నిలుస్తాయని నిరూపించి ఉన్నత ఉద్యోగానికి ఎంపికయ్యాడు వరక పంచాయతీ నర్తుపుట్టుగ గ్రామానికి చెందిన నర్తు నేతాజీ. పోలీసు శాఖలో ఇటీవల వెల్లడైన సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్ఐ) ఉద్యోగాల ఎంపిక పరీక్షల్లో ఓపెన్ కేటగిరీలో జోన్-01లో మూడో ర్యాంకు సాధించి ఆదర్శంగా నిలిచాడు. సన్నకారు పేదరైతు నర్తు రాజారావు, జేజెమ్మల కొడుకు నేతాజీ స్థానికంగా డిగ్రీ వరకు చదువుకున్నాడు. తర్వాత కాకినాడలో ఎస్సై ఉద్యోగం సాధనకు మూడు సంవత్సరాలుగా శిక్షణ తీసుకున్నాడు. కష్టానికి తగిన ప్రతిఫలంగా ఎస్సై ఉద్యోగం వరించడంతో ఆనందం వ్యక్తం చేశాడు.

నేడు 'ఆడుదాం ఆంధ్రా మారథాన్'

టెక్కలి: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా శనివారం మారథాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సీహెచ్ లక్ష్మీబాయి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు స్థానిక మండలాభివృద్ధి కార్యాలయం నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, యువత హాజరు కావాలని కోరారు.

పెరటి కోళ్ల పంపిణీ

సోంపేట: రాష్ట్రప్రభుత్వం రాయితీపై అందజేస్తున్న పెరటి కోళ్ల పెంచడంతో అధిక ఆదాయం పొందవచ్చునని ఎంపీపీ నిమ్మన దాస్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో పొదుపు సంఘాల మహిళలకు రాయితీపై పెరటి కోళ్లనును శుక్రవారం అందజేశారు. ఎంపీడీఓ బెందాళం వెంకటరమణ, సర్పంచ్ నగిరి ప్రభావతి, ఈవోపీఆర్డీ వెంకటరావు, ఏపీఎం రమణమ్మ, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

నీటి ఎద్దడితో తక్కువ దిగుబడులు



పంటకోత ప్రయోగం నిర్వహిస్తున్న దృశ్యం

సోంపేట: ఖరీఫ్ సీజనల్ నీటి ఎద్దడి కారణంగా వరి పంటలో మండలంలో తక్కువ దిగుబడులు వచ్చాయని వ్యవసాయాధికారి బి.నర్సింహామూర్తి తెలిపారు. ఉచిత పంటల బీమా పథకం కింద మండలంలోని లక్కవరం గ్రామంలో పంటకోత ప్రయోగాన్ని శుక్రవారం నిర్వహించారు. జాతీయ నమూనా సంస్థ సీనియర్ అధికారి కె.వి.సురేష్ కుమార్ పంటకోత నమూనాలు పరిశీలించారు. ఎకరానికి 800 కిలోల దిగుబడి వచ్చినట్లు ధ్రువీకరించారు. సహాయ గణాంక అధికారి ఎస్.రమ్య, బీమా సంస్థ ప్రతినిధి వెంకటరమణ పాణిగ్రాహి, గ్రామరెవెన్యూ అధికారి చంద్రకళ ఉన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



పొల్లాడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి బహుమతి ప్రదానం చేస్తున్న ఎంఈవో వెంకటరమణ, డాక్టర్ కె.లీల తదితరులు

వజ్రపుకొత్తూరు: విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎంఈవో-2 బి.వెంకటరమణ అన్నారు. మండలంలోని సాయి వినీత్ విద్యా సంస్థల్లో శ్రీనివాసరామానుజన్ జయంతి సందర్భంగా శుక్రవారం జరిగిన గణిత ఒలంపియాడ్ పరీక్షల్లో విజేతలుగా నిలిచిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవంలో ముఖ్యఅతిథిగా మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా మూడు నుంచి పదో తరగతి వరకు 684 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. వీరిలో ఎనిమిది మంది ప్రథమ స్థానంలో నిలవగా ఒక్కొక్కరికీ రూ.2 వేలు నగదు బహుమతి మెమెంటో, ద్వితీయ స్థానంలో నిలిచిన మరో ఎనిమిది మందికి వెయ్యి రూపాయలు చొప్పున నగదు, మెమెంటోను అందించారు. విజేతలుగా ఎక్కువ మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నిలవడం గమనార్హం. విశ్రాంత డిప్యూటీ డీఎం అండ్‌హెచ్ఓ డాక్టర్ కె.లీల అధ్యక్షతన కార్యక్రమంలో విద్యా సంస్థల ప్రిన్సిపాల్ అన్నెపు కైలాశరావు, వైస్ ప్రిన్సిపాల్ బత్తిని శ్రీనివాసరావు, జి.సాయి గోపాల్, బి.ధర్మారావు, ఎస్.షణ్ముఖరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచితంగా ఎస్ఎస్‌సీ మోడల్ టెస్ట్ పేపర్లు పంపిణీ



మోడల్ టెస్ట్ పేపర్లతో విద్యార్థులు, యూటీఎఫ్ ప్రతినిధులు

మందస: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సీ విద్యార్థులకు హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మోడల్ టెస్ట్ పేపర్లు పంపిణీ చేశారు. మండలంలోని పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 789 మంది విద్యార్థులకు వీటిని అందజేశారు. వక్తలు మాట్లాడుతూ.. యూటీఎఫ్ అధ్యయనం, అధ్యాపనం, సామాజికస్పృహ లక్ష్యంగా పని చేస్తోందన్నారు. పుస్తకాల ముద్రణకు ఏఎస్పీ బమ్మిడి శ్రీనాథుడు, ఎస్సై దాసరి ఈశ్వరరావు, కొంచాడ సత్యవీర్, రఘువీర్, జగ్గన్న మాస్టారు, యూటీఎఫ్ కార్యకర్తలు సహకరించారన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు లండ బాబూరావు, రాష్ట్ర కౌన్సిలర్ గుంట కోదండరావు, దాసరి ఈశ్వరరావు, హెచ్‌ఎం తారకేశ్వరరావు, ఎల్.సాంబమూర్తి, ఎం.చక్రధరరావు ఉన్నారు.

సాయిరాజ్ పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు



ఇచ్ఛాపురం: సాయిరాజ్ పేరిట స్వేచ్ఛావతి అమ్మవారికి పూజలు చేస్తున్న పార్టీ శ్రేణులు

ఇచ్ఛాపురం రూరల్, ఇచ్ఛాపురం, కవిటి: వైఎస్సార్ సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు, పార్టీ శ్రేణులు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఇచ్ఛాపురంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. లొద్దపుట్టిలోని ధనరాజులమ్మ ఆలయంలో సాయిరాజ్ పేరిట పూజలు చేశారు. అలాగే ఇచ్ఛాపురంలో గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో పూజలు చేసిన అనంతరం కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర పాల్గొన్నారు. కవిటిలోని చింతామణి అమ్మవారి ఆలయంలో కూడా పూజలు చేశారు. పార్టీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు పాల్గొన్నారు.

ప్రతీ కుటుంబానికి సంక్షేమం వర్తింపు



బ్రోచర్లను అందజేస్తున్న హైందవి, నాయకులు

టెక్కలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైఎస్సార్‌సీపీ నాయకురాలు డాక్టర్ దువ్వాడ హైందవి అన్నారు. టెక్కలి ఆదిఆంధ్రావీధిలో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆమె సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు టి.లోకేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఎం.కిశోర్, నాయకులు డి.గోపి, ఎస్.శంకర్, వి.శ్రీధర్‌రెడ్డి, ఎ.రాహుల్, జి.అప్పలరెడ్డి, జి.మోహన్‌రెడ్డి, పి.సుధాకర్, వై.అనంతయ్య, జానకీ, దాలయ్య, రాజారావు, కూర్మారావు, మహేష్, వెంకట్రావు ఉన్నారు.